# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 22 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 22, 2023
HYDERABAD
పేజీలు : 8
PAGES




క్రిస్మస్ తాత.. చిన్నారుల కేరింత ▸ ఆబిడ్స్ గన్‌ఫౌండ్రీలోని మహబూబియా బాలికల ప్రభుత్వ పాఠశాలలో గురువారం క్రిస్మస్ వేడుకల సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు ఇస్తున్న సాంటక్లాజ్ వేషధారి



తెలంగాణ భవన్‌లో గురువారం జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు

# నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం




## పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దాం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

బాధ్యతాయుత ప్రతిపక్షంగా ఉంటాం

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు అపూర్వ విజయం

కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రేటర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలపై నిరాశ చెందకుండా ప్రజల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. గురువారం బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో కేటీఆర్ సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని, హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నగర అభివృద్ధికి ఎప్పటిలాగే నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పని చేసే పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. జీహెచ్ఎంసీలో భారత రాష్ట్ర సమితికి అపూర్వ విజయం అందించడంలో కీలక పాత్ర వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఫ్యాన్సీ..కరెన్సీ

వాహనాల నంబర్లతో ఆర్టీఏకు ఆదాయం

పుట్టిన రోజు, పెళ్లిరోజు కలిసేలా నంబర్లు

లక్కీ నంబర్లే యజమానులకు సెంటిమెంట్

ఇప్పటి వరకు రూ. 57.6 కోట్ల ఆదాయం

రూ.21.60 లక్షలు పలికిన 9999

8




# అమేజింగ్ వెడ్డింగ్

మా పెండ్లికి బహుమతులొద్దు

చారిటబుల్ ట్రస్ట్‌కు విరాళ మివ్వండి

పెళ్లి పత్రికలో క్యూఆర్ కోడ్ ప్రచురణ

రిటర్న్ గిఫ్ట్ డబ్బులు ఆ చారిటబుల్ సంస్థకే

ఓ కొత్త జంట సామాజిక సేవ.. నేడు వివాహం

4

# మరో నాలుగు కరోనా కేసులు

నగరంలో 10కి చేరిన బాధితులు

అందుబాటులోకి ఆర్‌టీపీసీఆర్, ర్యాపిడ్ టెస్టులు

5



# కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం

## హోటళ్లు, రెస్టారెంట్లపై నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

ప్రజారోగ్యానికి జీహెచ్ఎంసీ పెద్దపీట

ఆహార నాణ్యతాప్రమాణాలపై అవగాహన

ప్రతి రోజూ ఒక సర్కిల్‌లో అధికారుల పర్యటన

ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ వ్యాన్‌తో తనిఖీలు

జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నంబరు

**040- 2111 1111**

3



# చలి పంజా

ఈశాన్య గాలుల ఎఫెక్ట్

గ్రేటర్‌లో రాత్రి ఉష్ణోగ్రత 13.6 డిగ్రీలు

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువకు పడిపోతున్నాయి. దీని ప్రభావంతో నగరంపై చలి పంజా విసురుతోంది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో రికార్డు స్థాయిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13.6 డిగ్రీలు, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.3 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 32 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.